ఏరు పడవలతో అందగించింది. పడవలు తెరచాపలతో సింగారించుకున్నవి. పడవ నడిపె జాలరి తెడ్డు వేసిన, గెరువిసరిన, గలగలమనె ఏటి సోయగాల్ని, నీటిసంగీతాన్ని పడవల వయ్యారాన్ని మురిపెంగచూస్తు ముందుకు నడుస్తున్నారు కొందరు.

ఏటివారనున్న ఇండ్లలో కర్వేపా కమ్ముకొస్తున్న క్రరప్పదు తనపనె తనదిగ ఏటిని చూస్తున్నవారిని, ఏటి వడ్డును దాటి రోడ్డుపై కొచ్చింది. రోడ్డుకిరువైపుల చూసింది.

# కడుపె కూతర!

శ్రీమతి కొండపల్లి కోటేశ్వరమ్మ

ఒకవైపు వెంకటేశ్వరస్వామి దేవాలయం, అరటె పండ్లు, కొబ్బరికాయలు, ఊదువత్తులు మొదలైనవి అమ్మేఅంగళ్లు... రెండవవైపున సారా దుకాణం, పచ్చి మిరపకాయల బజ్జీలు, కైమాపాకోడీలు మొదలైనవి తమ గుండెలపై పొయ్యెపెట్టుకుని వండి. అమ్మేబండ్లు, కనుపించాయి.

రెండవవైపు చూస్తున్న అప్పడిగుండె చప్పడైంది.

అప్పడు గుడివైపునకు తిరిగింది. చేతుల జోడించింది. గుండెలకానించుకుంది. కండ్లు మూసుకుంది. మనసుతో మాట్లాడుతుంది.

''ఎంకన్నబాబు! నాసేటిసెయ్యను. ఏరికిసొప్పను. నాపెనిమిటె తండి... తాగేవాడోనేదో... నాకు తెల్దు. నాపిల్లాడి తండి అంటె నాపెనిమిటి... తప్పతాగేవోడు. తాగడానికై... నామెల్లోని నాను, నాసెవులజోదు అమ్మోసినాడు.

ఆదుగత్తె తాగివోడెగాని... నన్ను తన్ననేద్సుమా...

బాబు! మాకిద్దరుట్టి పోనారు. మామేడ్సినాము. చావాయిసాధించినాము బాగాబాగా ఇనుకున్నాము. తలుపులమ్మతల్లి లోవకెళ్లా... ...పు కట్నాము. మొక్కినాము. ఆయమ్మపాదాలకి పసుపుగ్రుటారాస్నాము. పూలు గ్రుటావెట్టినాము.

ఆయమ్మతల్లి దయనుగల్తె ఇప్పుడున్నోడు నా కడుపులోవడ్డాడు. నాను-నా పెనిమిటె సంబరపడిపోనాము. సంతోసపడిపోనాము. ఇప్పుడున్నోడు భూమ్మీన వడకముందె ఆదు అంటె నా పెనిమిటె పోనాడు. తాగి తాగి గుండాగిపోనాడంత. నన్ను, కాకినాడ్ని వొగ్గేసి పోనాడనుకుంతున్నవసామి! నేదు నేదు ఈ లోకాన్నే వొగ్గెసిపోనాడు''. అంటూఅప్పడుకండ్లుతుడుచు కుంటు

''ఎంకన్నబాబు! నానబద్దసొప్పినా ఇంతావు. నిజం సొప్పినా ఇంతావు. నాను నిజమే సొప్పతానని, నీకు నిజంగానె తెల్సును ఆపదమొక్కులోడివంత. అన్నాయం వొప్పవంతగదా...? మరిగత్తె... ఇప్పడున్నోదు పుట్నాదు. మా వోలంతా... ''అయ్యపేరెట్టే అప్పడూ...'' అన్నారు. నాను ఆలోసిత్తావున్నాను. ఆ పిచ్చిమారాజు కొదుకు అంటె నాపెనిమిటె... సొపనంలో అగుపడి... నా మంచంమీన కూకుండి... ''ఒలె... అప్పడూ... అప్పడె మరిసిపోనావేటే... నాను సొప్పేది ఇచారించు. ఈదు తలుపులమ్మతల్లి లోవకెల్తె పుట్నాదు ఆయమ్మ తల్లి సల్లంగ సూత్తే... ఈదు బతికేత్తాడు. బట్టకట్టేత్తాడు. నీకు తోడైవత్తాడు. మరందుసేత ఈడికి లోవరాజని... పేరెట్టే...'' అన్నాడు. లోవరాజని పిలే... అన్నాడు.

నానచ్చుకున్నాను. సర్లే అన్నాను.

లోవరాజనె... పిల్సినాను.

రొమ్మునెట్టుకోని... సాకినాను.

నాను కట్టపెట్టుకోనేదు... ఉ... ఊ... నాను కట్టమే అనుకోనేదు. కరేపాగం పెత్తుకోని... ఈదీదికి తిర్గినాను. ఇంటింటికి అమ్మాను. కాలుసెయ్యి కూడ దీస్కున్నాను. కాలవగట్టుమీన... కమ్మలిల్లు కట్కున్నాను. లోవరాజెదిగేసినాడు. నాకన్నోరింటి ఆడగుంటని నాకోడల్దానిగ తెచ్చుకున్నాను. కులపోలంతా కూకుండి కులాసాకబుర్లాడ్నారు. ఎక్కడంతన్నావ సామి! పెల్లిపందిరికాడ... అదే తంతన్నావసామి! ''క్రరప్పడిక మీన కరేపాకమ్మక్కర్నేదని... కట్టపడక్కర్నేదని'' అన్నారు. ఖామోసన్నుకున్నాను.

(కండ్లు తుడుచుకుంటు) బాబు! ఈ నాకొదుకు అంటె లోవరాజు... తాగితూగడమెగాదు. తండినాగ తాగొచ్చి తూగి తొంగోడవమకుంతున్నావ! కాదంతె కాదు. మరోమాట సొప్పడం మరిసాను. ఏటిసెప్పమంతావు? ఆడిపెల్లంగల్తె... మేదరబుట్టలకు నెళ్లుగట్టి పావళా కాసులు... పదిపైసల బిల్లలు వట్టుకొత్తది. దానికి సుకంనేదు. నాను కరేపాకమ్మినై వట్టుకొత్తాను. నాసుకం నీకెరికె గందాసామి! ఆదుగల్తె రిక్సాగాడి తోల్తాదుగందా... ఇంటికి... కాన్డబ్బులియ్యదు. ఒక్కొక్కనోజు ఇంటికేరాదు. వొచ్చిన దినం... తాగి తూగుతావత్తాదు. ఆదు సంపాదించింది యియ్యకుంటెమానె. మాం తెచ్చినై ఆడ్కియ్యమంతాదు. మాం వొల్లకుంతె మామీనసెయ్యసేసుకుంతాదు. ఇల్లిరి పెట్టెత్తాదు.

బాబు! ఎంకన్నబాబు... నీవె ఇసారించు.

మామేటి సెయాల్నో సొప్పు.

ఆడి కొడ్కుల్ని ఎలా... సాకాల్నో సొప్పు.

ఓరి... దేవుడ...నాబతుకిట్టా... కట్టాలతోనె కమిలిపోనాది... నా కోడల్దాని బతుకా...ఏటి సెయ్యనేక ఏదుత్తుండాది. ఈ మాపాట్లు... మరే... ఆడగూతురికి... రానీకు... నానాడోళ్ల అందరమందిరి మొక్కుగ మొక్కడతాను.

బాబు! నానుపెట్టిపుట్టినోర్లాగ పేద్ద కోర్కెలు కోరనేదు. అంటె కార్లు గ్రుటా... భూములు బ్రుటా. అయ్య... నావోళ్లకి కావాల్నని... ఆశపోతును నాను కాను. అందుసేత నాకాసెనేదని... నానబద్దం సొప్పను. అసలు ఏ ఆశనేకుంటె... మనిసనెఓదు ఈ భూమ్మీనె వుండడంత. ఈమాట మాకావేశరమ్మగోరు సొప్పినారు. మరైతె... నీ ఆశ ఏ తంతావ! బయంపడక. బాబు! నాది సానసిన్న ఆశ.

నాకిద్దరు మనవల్లు పుట్నారు. పెద్దోడికి నీపేరెట్టుకున్నాను. సిన్నోడ్కి... అన్నవరం సామిపేరెట్టుకున్నాను. నానెందుకెట్టుకున్నానంతావు? మీరు సానా గొప్పోలనీ, మీ కొండలమీనికి సందునేకుండ మంది వత్తన్నారని, ఇనుకోని, ఇసారించుకోని ఎట్టుకున్నాను. మనసులోనిమాట ఇంతారని, మంచిగ సూసుకుంతారని ఎట్టుకున్నాను.

బాబు ఆ సన్నాసోళ్లు అంటె నా మనవళ్లుతాగకుండా వుంతెశాన. కట్టుకున్నోళ్లని కట్టపెట్టకుంతె శాన. నా కమ్మలింతోనె కాపరాలుసేత్తూ... వొణ్ణానికి, గుడ్డముక్కలకి కరువడకుంతెశాన. క్రరప్పని మనవళ్లు కమ్మంగనె బతుకీడుత్తున్నారని, కులపోళ్లు కూకుండప్పడు సొప్పకుంతెశాన... అప్పడు నాను కాటికెల్నిపర్నేదు... ఏ టికెల్నాపర్నేదు.'' అంటున్న అప్పడికి సైకిల్ బెల్ మోత వినిపించింది.

''ఏ ముసలమ్మో... బ్రతకాలనిలేదా...? లారీ వస్తున్న... నడిరోడ్డుమీదె వినబడనట్లె నుంచున్నావు. అంటున్న యువకుని మాటలకు కండ్లు తెరిచింది క్రరప్పడు.

''రోడ్డుపైన నిలబోవద్దనె డిప్పటోపీలు, భక్తులను క్యూలో నించోబెట్టె ఎర్రటోపీలు... వెంకటేశ్వరుని కూడ వేధించి ఏదో సాధించడానికి గుళ్లోకెళ్లి వుంటారు... ప్రక్కకు తప్పకో... లారీ కిందపడగల'' వంటు ''కొంతమంది క్రురవాళ్లు పుట్టుకతో వృద్ధులు.'' పాట పాడుకుంటు సైకిల్ తొక్కుకుంటు వెళ్లిపోయాడు.

ఎర్రటోపీల మాట విన్న క్రరప్పని కండ్లు అటు ఇటు భయంతో మూశాయి. మున్సిపాల్టీ వీధులలో

ఆకమ్మినందుకు ముడుపు చెల్లించమంటారనుకుంటు... డబ్బుల సంచిని గంపలోనుండి తీసి బొడ్డులో సవరించుకుంటు పరుగులాంటి నడకతో ఏటిపై నున్న పెద్దొంతెనెక్కింది. వంతెనపై మనవళ్లకు జీళ్ళు, క్రరకజ్జం కొనాలనుకున్న కోరికను చంపుకుని... వెనుకకు తిరిగి మాస్తు... ఇంటిదారి పట్టింది అప్పుడు.

** ** **

ఇంటికి సమీపిస్తున్న కొలది ఏడుపు వినిపిస్తుంది. ఇంటితలుపు తోసుకొని లోనికి వెళ్లేసరికి... కొప్పూడిన కోడలు... జుట్టుపట్టుకున్న కొడుకు కనుపించారు. కోపం పూనిన అప్పుడు కొడుకు చెయ్యట్టుకుంది. "సేతగానిసచ్చినోడ ఆడకూతుళ్లమీన ఆదారంపడి బతుకేద్దె గాడిద. నిన్ను మరిడి మాలక్షమ్మ మింగిపోను. జుత్తు దొలు ఎదవ!" అంటు తిట్టడం మొదలెట్టింది.

అప్పుడెత్తిన అప్పల నరసింహస్వామి అవతారం మాసిన లోవరాజు సూకాలమ్మజుట్టును వదిలేశాడు.

"మరోసుట్టుసారాకొట్టురమ్మని పిల్సినాదేటిరా...? సేతగాని ఎదవ. నాకడుపున సెడిపుట్టినోడ. నీకు పోగాలంరాను. అదేటిసేసిందిరా... నిన్ను... అన్యాయంగ కొట్టేత్తావు..." అంటున్న అప్పడ్ని మాస్తు.

"ఏటేయ్... పైడాపోరి బొచ్చుకుక్కనాగ మొగోనిపై కురుకుతూ... మొరిగెడతున్నావు. ఇది నాపెల్లం... దీన్ని నాను తిట్టుకుంతాను. కోపమొత్తె కొత్తుకుంతాను అడ్డుసొప్పేదానికి ఓరికి అక్కేనేదు. నీకు నానలుసై పోనాను. నీకసలు పపంచక గాణమె తెల్దు. ఓ సుట్టు నోకంవైపుకు సూడు. నోకం సంగతి ఇనుకో. తెల్సుకో గలవు...

నీవు పెట్టిపుట్టినోరు, మారాజు బిడ్డలు అంతావె... ఆరిల్లల్లో ఇపడుగల్తె తల్లి-కొడుకు ఒక్కటైపోనారంత. కట్నవట్టుకురమ్మని పెల్లంతో కొడుకంతె... ఎండి-బంగారంవట్టుకురమ్మని కోడల్దానితో తల్లంతదంత. ఇద్దరూ ఒక్కమాటమీన అత్తమానం ఆ కోడలిగుంతని... ఏపుకుతింతారంత. ఆపోరు పడనేక ఆ కోడల్దాయి, ఏడ్సుకొని, ఏడ్సుకొని... కొసొకు వల్లుకు అగ్గెట్టుకొనో... మెడకు వుర్రెట్టుకొనో... ఊపిరికొత్త పొది లెడ్తాదంత. ఒకబాబు హోటెళ్లవద్ద పాపరు సదివి రోజా ఈ ఊసులె సెపుతావుంతాడు.

మరిగల్తె నీవేమొ కోడల్దాన్ని ఎనకేసుకొత్తావు. దానికి వత్తాసువత్తావు.

నానసలు ఈ గుంతదాయిని, పెల్లాడనంతె... నిన్ను మెచ్చుకునెవోళ్లంత... నీతులు సొప్పినారుగందె.. నీతులు. రాములోరంతటోడు అయ్యమాట వినుకోని. అడవికి పోనాడని, నీకు అమ్మైన, అయ్యైన అప్పడే వనీ... అది నిన్ను అడవికి తోల్సేదని... దానికన్నోరింతికెల్లమంతావుందని... దానికన్నోరిల్లు, నీ అత్తోరిల్లుగ సేసుకోమంతావుందని... సొప్పి-సొప్పి... సూకాల్దాన్ని నాను సేసుకోను... వొప్పించేసినారు. గంతే...! ఇంతన్నవా... అంటు బీడీని నోట్లోపెట్టుకుంటు.

నాను పరాయి గుంతనె పెల్లాడుంతె నా అత్తోరు కట్టమిచ్చుండెవోరు. కట్టమియ్యకుంతె రిక్సాగాడి కొనిచ్చుండెవోరు. నానప్పుడు సొంతగాడి తొక్కుకుంతూ... బొబ్బిలిపుల్నా, బొబ్బిలిపుల్లో ఎన్.టి.



వోడ్నా... బండి తొక్కుతు బతికెవోడ్ని.

మరిప్పుడుగత్తె అద్దెగాడిమీనొచ్చేది సావుకోరికి సగ మివ్వాల్నా. గాడిసెడితే... బాగుసేయించాల్నా. పోలీ సోడికి మామూలీయాల్నా. ఆనాకొడుకు కేసెడ్తె లంచం గట్రా ఇచ్చుకుని గాడి తెచ్చుకోవాల్నా. నాను సంపా దించింది ఆటికె సరిపోదంతె... నామాట... వొవుళ్ల ఇంతారు... సేతులు దులుపుకోని నానింటికొత్తే... దమ్మిడీకాసీయనేదనె... నీతిట్లు కాయాల్నా ఏటె...?" అంటు తాగుతున్న బీడిని సెవులో పెట్టుకుని.

కట్టుకున్న పెండ్లమైనా నాకట్టం గయించి "మావ గాడితొకొచ్చినావుగందా... కాలులాగుతున్నాయా... సుక్కేసుకోను నీకాడ నేకుంతె నానియ్యనా... అన్దాయె. అనకుంతెమానె... అత్తాకోడర్లి ఒకటైపోనారని... నానేడుతుంటె... మూతి ముడుస్కుని ముంగీసవాగ సూత్తుంటె... నానేమైపోవాల్ను... అంత... నాని బ్బందివడి సావాల్నా... నాకీపొద్దు... బాడుగ దొరక నేదు. లావుకోపమొత్తే... నానేటి సేత్తానో... నాకు తెల్దు. నూకాల్దాని కాడనేకుంతే... నీకాడ్డి... యియ్యే!" అంటున్న లోవరాజును మూస్తున్న అప్పుడు

ఏటి సేత్తావురా...? ఏడిసేత్తావ... ఏట్లో దూకేత్తావ... సత్తానని క్రరప్పని భయంపెడతావ... కథలు సొప్పి క్రరప్పని మాయసేత్తావ... నానిపొద్దు... భయంపడేది నేదు. కానీ కాసిచ్చేది నేదు." అంది.

"నీ అమ్మ... నీకు సొప్పిన, గత్తుకుసొప్పిన నాబమె నేదు. ఎదవముండకాన నన్ను సావమంతెవె...?" అంటు అప్పడ్ని క్రిందికి పడవేసి బొడ్డులోని డబ్బుల సంచిలాక్కుని నడవబోయాడు లోవరాజు.

అప్పుడు పైకిలేచి లోవరాజు కాలును కదలకుండ పట్టుకుంది. సంచిని అందుకోవడానికి చేతిని క్రిందికి లాగింది. సంచిని అందుకోనీయకుండ గుంజుకున్నాడు. చేతిని పైకెత్తాడు. నూకాలమ్మ నెల్లుగట్టే కత్తి సూర్లో కనుపిస్తుంటె ఆడు మూశాడు... బైటకు లాగాడు. దాన్ని అప్పడిమీదికి విసిరాడు. అది అప్పడిచేతిపై దిగబ డింది... అప్పుడు క్రిందికి పడిపోయింది. రక్తం చిమ్మింది. రక్తంచూసిన లోవరాజుకు తాగిన మైకం కాస్త తగ్గింది. బైటకు పారిపోయాడు.

"ఓలమ్మో... నా అత్తసచ్చిపోనాది... ఓ సింహాద్రి మావ... ఓ...సీతమ్మత్తా... బేగెల్లి రండి... రగ్తం మదుగైపోనాది..." అంటు ఏడుస్తు ఇరుగుపొరుగును పిలిచింది నూకాలమ్మ.

ఇరుగు పొరుగు ఇంటిచుట్టు మూగారు. "రిక్షా గాడితేండిరా." అన్నాడు సింహాద్రి. "బేగి ఆసుపత్రికి తీసుకుపొండి." అంది సీతమ్మ. "పెద్దాసుపత్రిక" అన్నాడు రిక్షాతెచ్చినతను. "నేదు నేదు నాను సొప్పి నట్టు ఇనుకోని... బాస్కరావుబాబు ఆసుపత్రికి... గాడీని పోనియ"న్నాడు సింహాద్రి. గాడి అప్పడ్ని తీసు కొని కదిలింది. ఆస్పటల్‌కు వెళ్లగా మిగిలినవారితో... అంటుంది సీతమ్మ.

"సిమ్మాద్రిమావ... బాస్కరావుబాబుకాడికి తీస్కెల్లమని ఎందుకన్నాడనుకుంతున్నారు. ఆ బాబు అత్తగోరు... కామేశరమ్మగోరు చానా మంచోరంత. ఆయమ్మకి మన అప్పాయమ్మ పైటలేసి వయస్సొచ్చిన కాడ నుంచి ఎరికెనంత. ఆరు బొమ్మర్లైన మనం సెటు గోల్లమైన, అప్పడ్ని ఆయమ్మ అమ్మనాగె సూసె దంత. తొలుతగ ఆయమ్మే మనప్పాయమ్మను మురిపెంగ

## యజమాని

నీ సంస్థ బత్తాయి పండు
రసం నీకు తొక్కులు నాకు
నీ ఆఫీసు కసాయి కొట్టు
నా రక్తమాంసాలు నీకు, ఎముకలు నీ కుక్కలకు
నీ జీవితం గుర్రప్పందాలకు అంకితం
గుర్రపు పరుగు నాకు, జాక్‌పాట్ నీకు
నీ కార్యాలయం ఆధ్యాత్మిక మఠం
నా శరీరం నీకు, ఆత్మ పరమాత్ముడికి

—సాత్యకి

వెలువడింది!
ఒక రాధ కోసం
ఇద్దరు కృష్ణుల కురుక్షేత్రం
వీరేంద్రనాథ్
గ్ల్యామర్ క్రైమ్ నవలాక్షేత్రం!
యండమూరి
వీరేంద్రనాథ్
ఒక రాధ ఇద్దరు కృష్ణులు
వెల: 18 రూ.
పుస్తకం ధర M.O. చేయండి. పోస్ట్
ఖర్చులకు V.P.లో పుస్తకం పంపగలం!
నవసాహితి బుక్ హౌస్
ఏలూరురోడ్ • విజయవాడ-520002
NBH 85/6

IAS EXAM 1986
HYDERABAD STUDY CIRCLE
*(Non-Profit Registered Society)*
Offers Guidance
Our Results
1984: IAS 5; IPS 3; Central Services 4
1983: IAS 4; IPS 3; Central Services 12
1982: IAS 4; IPS 3; Central Services 8
1981: IAS 6; IPS 3; Central Services 5
*Also Offers Guidance for*
BANK OFFICERS EXAM
*If interested in enrolment contact the Study Circle or write to:*
The Secretary, enclosing a Postal Order for Rs. 5/-
HYDERABAD STUDY CIRCLE
1-2-365/25/C, Near Indira Park X' Road,
Domalguda, Hyderabad -29.
Phone No: 65654.

'అప్పడూ' అన్నాదంత. ఆ పొద్దునుంచి... ఇంటిపేరు క్రిగంతా మరందేసత క్రరప్పడైపోనాదంత. కాకినాడకె క్రరప్పడైపోనాదిగందా?

అప్పడి పెనిమిటి సచ్చిపోనంక ఆయమ్మగోరు అప్పడ్ని మరీపేమగ సూశారంత. ఆరి గుమ్మాల్కి మామిడిరొట్ట తోరనం కడితెశాన, అప్పడికీ... పూలారం, బొబత్తులు, బూర్లు, వొణ్ణం... ఏటేటో... బుట్టనిండా 'పట్టుకెల్లే'... అని ఎట్టేవోరంత... అది గత్తె... ''అప్పాయిలారాయె''...అని నన్ను పిలీసి... దాని కుటుమానంతో సమంగ నాకు ఎట్టేది. ఆరిని... ఆరి మంచిని కూర్చి అరికథనాగ సొప్పేది. ఆరిరుణం ఈ జన్మకు తీర్చనేననేది. ఆరింటికెల్లి పనిగ్రటా కన్నో; రింట్కాడ సేసెట్టినట్టు సేసెట్టేది. ఆరు అప్పడ్కి అప్పగ్రటా ఇచ్చేవోరంత. పాతిక- పరక దాసెట్టే వోరంత. మరందేసతసిమ్మాద్రి మావ... ఆయమ్మ గోరి అల్లుడు గోరికాడికె... అంపించా'' డంది.

** ** **

ఆస్పటల్లో అప్పనిగాయం మానుపడతుంది. అప్పడు తెలివిగానె మాట్లాడుతుంది. వారం రోజులలో డిస్చార్జి చేస్తారనుకుంటున్నారు. అప్పడికి అన్నం పట్టుకు వెళ్లింది నూకాలమ్మ.

కోడలి దీనవదనం మాస్తున్న అప్పడు... దిగులడకె... నానుసచ్చిపోన్లేయె... ఆడింటికొత్తున్నాడ... అల్లరి గ్రటా సేత్తన్నాడ... కుర్రనాగన్నలు కూడు తింతన్నార...''అంటు పలకరించింది.


''నేదు... ఆడు నావడ్మెనేదు... ఇంటికినాక... వారం దినాలైంది. ఆడ్ని పోలీసులు ఎట్టికెల్నారంత. జైల్లో ఎట్టేసినారంత. ఇప్పట్లోవదిలెట్టరంత. సిమ్మాద్రి మావ సొప్పినా''డంది నూకాలమ్మ.

ఆ మాటలింటున్న అప్పడికి కండ్లు తిరిగినై. చెమటలుపట్టినై. మతిలేనట్లుగ్గ మంచంపై వాలిపోయింది. అత్తను మాస్తున్న నూకాలమ్మ బావురుమంది. డ్యూటీ నర్సు పరుగునవచ్చింది. ''ఇంతకు ముందు బాగానె వుందిగ. ఎందుకిట్లా పడిపోయింది'' అంది. ''ఏటో... నాకు తెల్దు'' అంది నూకాలమ్మ. విశ్రాంతిగ పడుకో నిమ్మని, మాట్లాడవద్దని లేచిన తరువాతనె అన్నం పెట్టమని'' చెప్పి వెళ్లిపోయింది నర్సు.

అరగంట తరువాత అప్పడు లేచింది. కూర్చుంది. డాక్టరును చూసి నిలుచోబోయింది. ఆయన వారించాడు. టెంపరేచరు మాస్తున్న డాక్టరుతో... ''బాబు! ఇన్నారా... ఆడ్ని జైల్లో ఎట్టారంత. కోడల్ది కూసంత మొగంజేసుకోని సొప్పింది.'' అన్నది. డాక్టరు ''ఊ... అన్నాడు.

''బాబు! ఆడగుపడకుంతె... నానుబతకనేను. ఆడ్ని నానెట్టా సాక్నానో మీ అత్తమ్మగోర్కి బాగా తెల్సును. ముందునాకిద్దరుట్టి పోనారని, ఈడుట్టగానె ఈడి సెవ్వికి అమ్మగోరు బంగారప్పోగు గుత్తించి... ''నూరేల్లు బతకరా'' అని దీవించినారు. ఆడికైదెల్లొచ్చినంక, ఆడు నాకొంగట్టు కొత్తుంటే సూసి, నవ్వి ''అప్పడు... ఆడ్ని బర్లోయెయ్యే!''అన్నారు.

''బంతినాగున్నోడ్ని బర్లోఏత్తే... పంతుల్లు గ్రటా కొట్టేత్తారని... భయంపడి... నానాపనిసేయనేదు.




వుప్పడు టేషన్లా ఆడ్ని కొట్టేత్తున్నారో... ఏటో!'' అంటున్న అప్పడి కండ్లనిండా నీరు ఉబికింది.

''చదవకపోయిన... సంపాదించకపోయిన పౌరుషానికి తక్కువ లేదుగదా!'' అన్నాడు డాక్టరు.

''బాబు! ఆడిపెతాపవంత నామీన, పెల్లమీనేను. బైటాడు పావలా కాస్కుసెల్లడు. ఆ ఎర్రోన్ని... ఎర్రటోపీలోల్లు... అప్పడ్ని వొడిసావురా... అంతా నాటీలతో వొడుత్తున్నారేమో...'' అంటున్న అప్పడి కంటి నీరు చూసిన డాక్టరు

''ఏడవకు... ఏడ్చావంటె... జ్వరంరావచ్చును. నీకింక శక్తిపూర్తిగ రాలేదు. వాడు... నీవనుకున్నంత అమాయకుడు కాడు. వాడ్ని కొన్నాళ్లపాటు... అక్కడె వుండనివ్వు- నీకు నీరసం తగ్గి ఆరోగ్యంగావుంటె... నీవె కుటుంబాన్ని పెంచగల''వన్నాడు డాక్టరు.

''అలాగనకు బాబు! ఆడునేకుంతె నాకొన్నమెక్కదు. నిదరరాదు... ఆడు, ఆడి పెల్లంపిల్లలు నాసుట్టు కూకుండి... నానట్టికెల్లింది. (అంటె మీరు మీరు ఎట్టేంది) నాసేత్తో ఎట్టేంది. తింతావుంతే... నాకు సంబరంగుంతది. ఆల్లని సూత్తుంతే నాకాకలేతెల్దు... ఏనిగంతసెత్తి... నాకొచ్చేత్తది... అప్పడుగత్తె... వొణ్ణం తినె... అత్తా... అంతా నూకాలు నాముందు గిన్నెడితే... నాలుగే...ముద్దలు తింతేశాన... నానుకున్కు తీయగల్ను... నీరసం నాడక నిల్నెనిలవ''దంది అప్పడు.

చిరునవ్వు నవ్వుకుంటు భోజనం చెయ్యమంటు... వెళ్లిపోయాడు డాక్టరు.

సాయంత్రం కోడలి సహాయంతో అప్పడు కామేశ్వరమ్మగారింటికి వెళ్లింది. అల్లునిద్వారా విషయమంతా విన్న కామేశ్వరమ్మగారు ''కష్టపడి గడించింది, ఆ వెధవకోసం ఖర్చుచేస్తానని చెప్పడాని కొచ్చావా? అప్పడూ'' అంది.

''ఆమె పిలుపులోని ఆప్యాయతకు అప్పడి దుఃఖం అంచులు దాటింది.

''కష్టాలను సహనంతో ఎదర్కోవడానికి, కన్నీరును కడవలాది కార్చడానికె నీవు పుట్టావు. నాకు నీవు తెలిసినప్పటి నుండి నీవేడుస్తూనె వున్నావు. నీపై దేవునికి జాలి, కనికరం కలుగలేదు. నీ జీవితమె ఇంత కాబోలు ఏడవకె'' అంది కామేశ్వరమ్మ.

''వాడు ఒక సంవత్సరం అక్కడ వుంటేనె మారిచేమో... లంచం ఇచ్చి విడిపించినా... మంచిదారికి వస్తాడని నమ్మకమేమిటి? వాడు ఇంట్లో లేకుంటె ఏం మునిగిపోదు. వాడు లేకుంటె పదిరాళ్లు వెనకపడతవి. అప్పడు రిక్షాకొనివ్వవచ్చును... సొంత రిక్షా కావాలంటున్నాడని చెప్పావుగదా... అంది కామేశ్వరమ్మ కూతురు.

''వాడు కావలన్నవన్నీ కొనిస్తారన్నమాట...'' అలాంటి వెధవలకి ఏమిచ్చీ బాగుచెయ్యలేరు. వాడెక్కడున్న ఒక్కటేను... అసలు ఆ ఇద్దరితో పాటు... వాడు సచ్చాడనుకుంటె సరిపోతుంది... వేధించే వెధవని ఎందుకు విడిపించాలి...'' అంది కామేశ్వరమ్మ మనుమరాలు.

''అంతమాట నానినలేనంటు చెవులు మూసుకున్న అప్పడు ''గంపెడు కండలతో'' ఆడ్ని నాను కనుకున్నాను. ఇది కడుపె కూతర... గద్గద కంఠంతో... అంటు పొట్టపై చెయ్యిపెట్టుకుని కొట్టుకుంటు చూపించింది అప్పడు.

రెండురోజుల అనంతరం

''కత్తిపీటమీన... పడిపోనాననీ... క్రరప్పడు సొప్పినాదంత. అదిసేతిలో దిగవడిపోనాదని... బాస్కరరావు బాబు అదినాగి... ఆసేతికి కట్టేసినాడని కూడ సొప్పినాదంత. ఎక్కడ సొప్పినాదని... అడిక్కండి! అది పోలీసు పెద్దకాడె సొప్పినాదంత. ''డాక్టరు బాబు'' అనాగె రాసెట్టినాడంత... మరందుగత్తె ఎర్రటోపీల కాడున్న కేసు తూనీగనాగ ఎగిరెల్లి పోనాదంత. ఇన్నారుగా...? అన్నాడు వీదిలోని వారితో... వీధికి పెద్ద సిమ్మాద్రి.

ఇది మహిళా అంతర్జాతీయ దశకం అని, 1975-85 దశకాన్ని అంతర్జాతీయ మహిళా దశకంగ మెక్సికో సిటీలో జరిగిన రెండవ మహాసభ తీర్మానించింది. మూడవసభ 15-7-85 నుండి రెండు వారాలపాటు నైరోబీలో జరిగింది. ఆ సందర్భంగా మహిళా దశాబ్దానికి కథరాయడం జరిగింది.

—రచయిత్రి